క్లుప్తంగా

నేడు లక్ష తులసి పూజ

సామర్లకోట: మండలంలోని వేట్లపాలెంలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్ష తులసి పూజ నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త పెండ్యాల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ధనుర్మాసం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెల్లవారు జామున గోపూజ ఉంటుందని, ఫిబ్రవరి ఆరు నుంచి 14 వరకు స్వామి వారి కల్యాణోత్సవాలు ఉంటాయన్నారు.

బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిపివేత



ఉప్పాడ బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిపివేసిన పోలీసులు

కొత్తపల్లి: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉప్పాడ బీచ్‌కు పర్యాటకులు పోటెత్తారు. ఉదయం నుంచి వేలాది వాహనాల్లో పర్యాటకులు తరలిరావడంతో బీచ్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో బీచ్ రోడ్డులో రాకపోకల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఉప్పాడ బీచ్ రోడ్డులో నుంచి వాహనాలను పిఠాపురం వైపుగా దారి మళ్లించారు. పోలీసులు ఉప్పాడ బీచ్ రోడ్డు సెంటర్, వాకలపూడి లైట్ హౌస్ వద్ద వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ



బదిలీ అయిన సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌ను సత్కరించిన మేనేజర్ రమేష్

సామర్లకోట: స్థానిక రైల్వే సీనియర్ చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు ఏవీఎస్ సంతోష్‌కుమార్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి ఆయన సేవలను కొనియాడారు.

సుమారు మూడేళ్ల పాటు స్థానిక రైల్వేలో పని చేసిన ఆయన విజయవాడ సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరుగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన స్థానంలో యలమంచి నుంచి మహేష్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన సంతోష్‌కుమార్‌కు రైల్వే స్టేషన్ మేనేజరు ఎం రమేష్ రిలీవింగ్ ఆర్డర్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు గిరి, ఎస్‌ఎస్ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాసుపత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418

మైకా ముప్పు తప్పేదెలా?

- వినియోగంపై చర్యలు అంతంతే
- విచ్చలవిడిగా సాగుతున్న విక్రయాలు
- వ్యర్థాల వల్ల భూగర్భం కలుషితం
- తద్వారా జనావళికి తీవ్ర నష్టం



పట్టణంలో ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై దాడులు చేస్తున్న సిబ్బంది (ఫైల్)

పెద్దాపురం: పాలిథిన్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. స్వల్ప కాలంలో అవి భూమిలో కలవకపోవడంతో వాటిలోని హానికారక రసాయనాలు భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం ఉంది. దీంతో ప్రాణాంతక క్యాన్సర్ వంటి రోగాలు సైతం వచ్చే ప్రమాదం ఉంది.

అలాగే ప్రజలు వాడి పడవేసిన పాలిథిన్ సంచుల నుంచి ప్రమాదకరమైన డాయక్సిన్ విడుదలై శ్వాసకోస వ్యాధుల బారిన అవకాశం కూడా ఉంది. అధికారులు వీటి వినియోగాన్ని నిషేధించేలా చేసిన చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విజయవాడ, విశాఖ నుంచే..

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్టణం తదితర ప్రాంతాల నుంచి ప్లాస్టిక్ సంచులు నేరుగా హోల్‌సేల్ దుకాణాలకు చేరుతున్నాయి. పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లోని హోల్‌సేల్ దుకాణాల నుంచి రిటైల్ వ్యాపారులకు, తోపుడు బళ్లకు విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు హోల్‌సేల్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తే ప్లాస్టిక్ సంచుల విక్రయాలు చాలా వరకు తగ్గే అవకాశం ఉంది.

అంతంత మాత్రంగా దాడులు

ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై సంబంధిత అధికారులు అంతంతమాత్రంగానే దాడులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, ఆయా గ్రామాల్లో మాత్రం ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు చేపట్టిన దాఖలాల్లేవు. ఇప్పటికైనా సంబంధింత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాల్సి ఉంది.

షరా మామూలే..

రెండు పట్టణాల అధికారులు మున్సిపల్ పరిధిలో అడపాదడపా దాడులు నిర్వహించినప్పటికీ వ్యాపారుల పనితీరు మాత్రం మారడం లేదు. అధికారులు మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రజలను చైతన్య పరచాలి



పాలిథిన్ కవర్ల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం చేసి, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన ఆవసరం ఉంది. వీటి నియంత్రణకు ప్రభుత్వం చేసిన చట్టాలను అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

– తాడి కస్తూరి, సామాజిక కార్యకర్త, వీరరాజుపేట, పెద్దాపురం

అందరి సహకారం అవసరం



ప్లాస్టిక్ సంచుల నియంత్రణలో ప్రజల సహకారం అవసరం. ప్లాస్టిక్ సంచులు కొనుగోలు మాని చేతి సంచులు వాడాలి. పాలిథిన్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తప్పవు. వ్యాపారులు, ప్రజలు సహకరించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చెయ్యాలి

– కేవీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్, పెద్దాపురం

దేవుని ఆశీస్సులే సమాజాభివృద్ధికి నాంది



దివిలి చర్చిలో సహపంక్తి విందులో పాల్గొన్న విశ్వాసులు

పెద్దాపురం: దేవుని ఆశీస్సులే సమాజాభివృద్ధికి నాందని క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు ఫాస్టర్ రెవరెండ్ నంగిన సత్యానందం అన్నారు. క్రీస్తు ఆరాధనల్లో భాగంగా నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ బుధవారం ప్రేమవిందు ఆరాధన నిర్వహించారు. సీజీఎం అధ్యక్షులు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన సుమారు 1500 మందికి ప్రేమవిందు నిర్వహించారు.

కార్యక్రమంలో దైవజనులు అభిషేక్, పాస్టరమ్మలు నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. అలాగే పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో డైరెక్టర్ రాయవరపు వీరబాబు, సత్య దంపతులు విద్యార్థులతో న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేయించి వేడుకలు నిర్వహించారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

జీవిత అర్థాన్ని పరమార్థంగా మార్చుకోవాలి

డాక్టర్ ఉమర్ ఆలీషా



సభలో ప్రసంగిస్తున్న ఉమర్ ఆలీషా

పిఠాపురం: జీవిత అర్థాన్ని పరమార్థంగా మార్చుకొనే మహోన్నత మానవతా దేవాలయం శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్థానిక శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలోని నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాసభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆధ్యాత్మికత మానసిక వ్యవస్థను నియంత్రించి ప్రశాంతతను కలుగజేస్తోందన్నారు. చిన్నారుల కోసం తాత్విక బాల వికాస్, యువత కోసం తాత్విక యువ వికాస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవాళిలో ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞాన జ్యోతులను వెలిగించి విశ్వ మానవ శాంతి కోసం ప్రతిఒక్కరిలో మానవత్వపు విలువలు వికసింపచేస్తున్నట్టు చెప్పారు. తాత్విక బాల వికాస్ విద్యార్థులు అభినవ చంద్రకళ, లిఖిలా ఉమామహేశ్వరి, అమరనాథ్‌రెడ్డి, సంహిత, ఉర్విషా ప్రసంగాలు సభికులను అలరించాయి.

డ్రోన్ పైలట్ శిక్షణపై అవగాహన

తెలంగాణలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ రామ గోపాలవర్మ డ్రోన్ పైలట్ శిక్షణపై అవగాహన కల్పించారు. యువతకు ఉపాధి అవకాశాలపై ప్రసంగించారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్‌టీవీ ప్రసాద వర్మ, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పీఠం విశ్వవ్యాప్తికి 72 విభాగాల్లో సభ్యుల సహకారం కోరారు. 2025 సంవత్సరానికి సంగీత స్వరనిధి యేడిద సుబ్రహ్మణ్యం స్మారక సంగీత శిరోమణి అవార్డును ఇద్దరు ప్రముఖ సంగీత సేవకులు ముకుంద ప్రవీణ్, ఉమామహేశ్వరి దంపతులకు రూ.25 వేలు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. ప్రసాద వర్మ సంగీత స్వర నిధి యేడిద సుబ్రహ్మణ్యం పీఠానికి చేసిన సంగీత సేవలు సభకు వివరించారు. నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. స్వామి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా నిరుపేద మహిళకు కుట్టు మెషీన్ అందజేశారు. ఈట ఉమా లతాశ్రీ ఈ కార్యక్రమానికి సహకరించారు. అనంతరం తాత్విక బాలవికాస్ విద్యార్థులు అభినవ్ చంద్రకళ, ఉర్విషా , సంహితలను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, పింగళి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర పుణ్య కాలంలో 126 మందికి పీఠాధిపతి మహామంత్రం ఉపదేశించారు. నూతన సంవత్సర సభకు హాజరైన వేలాది మంది సభ్యులు, భక్తులు, అతిథులకు భోజన సౌకర్యం కల్పించారు.

రిక్షా కార్మికులకు దుప్పట్ల పంపిణీ

ప్రత్తిపాడు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు లయన్స్‌క్లబ్ సభ్యులు బుధవారం రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అరకు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కొల్లాబత్తుల వేణుగోపాల్ సమకూర్చిన దుప్పట్లను ప్రత్తిపాడులో రిక్షా కార్మికులకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు, ఇంజినీర్ మోహన్ అందజేశారు.

గిడజాంలో..

రౌతులపూడి: మండలంలోని గిడజాంలో కృపా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బండారు బైరాగి ఆధ్వర్యంలో బుధవారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలోని వితంతువులకు దుస్తులు అందజేశారు. తొలుత హోలీ లైట్ చర్చిలో ప్రత్యే క పార్థనలు నిర్వహించారు. ఆయన క్రీస్తు సందేశాన్ని అందించారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



ప్రమాద స్థలంలో పడి ఉన్న ఆటోలు

శంఖవరం: మండలంలోని పి.మల్లాపురం శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... అడ్డతీగల గ్రామానికి చెందిన పలువురు బంధువుల ఇంటిలో శుభకార్యం నిమిత్తం పి.మల్లాపురం వచ్చారు. కార్యక్రమం ముగించుకుని అడ్డతీగలకు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రామ శివారులో వారు వెళుతున్న ఆటోను మరో ఆటో ఢీకొట్టింది. ఒక్కక్క ఆటో సుమారు 10 మంది ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు కాగా వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నేడు మాండవ్య నారాయణుని కల్యాణం



సామర్లకోటలోని మాండవ్య నారాయణస్వామి ఆలయం



గ్రామోత్సవంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

సామర్లకోట: స్థానిక శ్రీ, భూ సమేత మాండవ్యనారాయణుని కల్యాణం గురువారం నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు రఘురామ్ ఆచార్యులు తెలిపారు. ఆలయంలో గత నెల 16 నుంచి ప్రారంభమైన ధనుర్మాస పూజలు ఈ నెల 13 వరకు సాగనున్నాయి. పదో తేదీన ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారి దర్శనాన్ని ఉత్తర ద్వారం నుంచి కల్పిస్తారని అర్చకులు తెలిపారు. 13న భోగి పండగను పురస్కరించుకుని గోదా కల్యాణం నిర్వహించనున్నారు.

భక్తి శ్రద్ధలతో గ్రామోత్సవం

బుధవారం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. ఆలయం నుంచి కాలిబాట వంతెన మీదుగా ఫ్లైటవర్ బ్రిడ్జి స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, చిన్నవీధి, పెద్దవీధి, యార్లగడ్డ వారి వీధి, నీలమ్మచెరువు, మఠంసెంటర్, అయోధ్యరామ పురం, కొత్తూరు నుంచి రాత్రికి గ్రామోత్సవం ఆలయంకు చేరింది.

వైభవంగా మహాకుంభాభిషేకం



తామరాడలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

కిర్లంపూడి: మండలంలోని తామరాడలో వేంచేసిన కనకదుర్గమ్మ అమ్మవారికి బుధవారం మహా కుంభాభిషేకం నిర్వహించారు. అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా గ్రామానికి చెందిన మహిళలు పవిత్ర జలాలతో నింపిన కలశాలను శిరస్సున ధరించి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పవిత్ర జలాలను ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి అభిషేకించారు. అనంతరం ఆలయ వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

ఉత్సాహంగా న్యూ ఇయర్ వేడుకలు



సామర్లకోటలో దొరబాబును గజమాలతో సత్కరించిన అభిమానులు



వాకతిప్పలో వైఎస్సార్ సీపీ నేత ఆనాల సుదర్శన్‌ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



సామర్లకోటలో కేక్ కట్ చేసిన ఆవాల లక్ష్మీనారాయణ దంపతులు

సామర్లకోట: న్యూ ఇయర్ వేడుకలు మిన్నంటాయి. పలు రాజకీయ పార్టీలు వారి క్యాడర్‌కు అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేశారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చేవారు వెళ్లే వారితో ఆయా పార్టీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లు కిటకిటలాడాయి. అచ్చంపేటలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు పంచారామ క్షేత్ర ఆలయ పండితులు ఈ సందర్భంగా ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్టింగ్ చేశారు. అభిమానులు దొరబాబును గజమాలతో సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌లు గంగిరెడ్డి అరుణ, బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపీపీలు పెంకే సత్యవతి, బొబ్బరాడ సత్తిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, సీనియర్ రాజకీయ నాయకుడు అత్తిలి వెంకటసీతారామస్వామి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు శుభాకాంక్షలు చెప్పారు. కౌడా చైర్మన్ తుమ్మల బాబు పులిమేరులో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యారక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆవాల రాజేశ్వరీ వారి స్వగృహంలో అభిమానుల మధ్య కేక్ కట్టింగ్ చేశారు. పలువురు కౌన్సిలర్లు, బీసీ సంఘ నేతలు ఆవాల దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్లు గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య వారి ఇళ్ల వద్ద అభిమానులు అధికారులతో కలిసి కేక్ కట్టింగ్ చేశారు. వివిధ పార్టీల నాయకులు, అభిమానులు భారత మాత సేవా పరిషత్ అధ్యక్షుడు గౌరకపూడి చిన్నయ్యదొరకు భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాలకు భక్తుల తాకిడి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పిఠాపురం పాదగయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కొత్తపల్లి: పిఠాపురం నియోజకవర్గంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. తమ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. యువతీ, యువకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, విద్యార్థులు తమ స్నేహితులకు గ్రీటింగ్ కార్డులు, చాక్లెట్లను పంపిణీ చేశారు. వాకతిప్పలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు పాలాని దొరబాబు, కర్రి చిన్నారావు, ఎంపీటీసీలు రాయుడు విష్ణు, దాకే రాజ్‌కుమార్, గోగు బుజ్జి, గోపి హరిబాబు, రాపర్తి శ్రీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సీపీ నాయకుడు రావు చిన్నారావు తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం – న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా – సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య – బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి – బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి – చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి – తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55